www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -171 ఆదివారం 01 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

# వర్ష బీభత్సం

- సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు
- హుజూర్‌నగర్‌లో 29, చిలుకూరులో 28 సెం.మీ. వర్షపాతం
- కోదాడ వద్ద హైదరాబాద్-విజయవాడ రహదారిపై నిలిచిన రాకపోకలు
- విజయవాడ వెళ్లే వాహనాలు మిర్యాలగూడ, గుంటూరు మీదుగా మళ్లింపు
- నేడు, రేపు రాష్ట్రంలో రెడ్ ఎలర్ట్


2లో.

# విజయవాడ జలదిగ్బంధం

మొగల్రాజపురంలో విరిగిపడిన కొండచరియలు

విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో నాలుగుకు పెరిగిన మృతుల సంఖ్య

మృతుల సంఖ్య పెరగడంపై సీఎం చంద్రబాబు విచారం


2లో.

# మా టార్గెట్ పాతబస్తీ...


2లో.

ఎంఐఎం ఆనవాళ్లు లేకుండా చేస్తాం

పాతబస్తీని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం

మోసాల్లో కేసీఆర్‌ను మించిన కాంగ్రెస్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



# హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే

2లో.

: రేవంత్ రెడ్డి

నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం

సాగర్ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం



# గురుకులాల్లో ఏమిటీ దుస్థితి?


2లో.

అసమర్థ పాలనతో 38 మంది చనిపోయారు: హరీశ్‌రావు

సబితా ఇంద్రారెడ్డితో కలిసి పాలమాకుల కేజీబీవీలో పరిశీలన

# సోమవారం రోజున పాఠశాలలకు సెలవు

హైదరాబాద్ ఆగస్టు 31, ప్రజావినికిడి, :
రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురస్తాయని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అప్రమత్తమైంది. హైదరాబాద్ జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున .. ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, విద్యుత్, ఆర్అండ్‌బీ శాఖలతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు కూడా నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే హైదరాబాద్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ 040-23202813, 9063423979 నెంబరుతో పాటు ఆర్డీవో హైదరాబాద్ 7416818610, 9985117660, సికింద్రాబాద్ ఆర్డీవో ఫోన్ నెంబర్ 8019747481లకు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని సూచించారు.

# మహిళలపై నేరాల కేసుల్లో సత్వర న్యాయం అవసరం


4లో.


2లో.

# కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు పొడిగింపు

మరో రెండు నెలలు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

జూన్ నెలలో ఓసారి, ఇప్పుడు మరోసారి పొడిగింపు

అక్టోబర్ నెలాఖరుతో ముగియనున్న తాజా గడువు

# వర్ష బీభత్సం



హైదరాబాద్  ఆగస్టు 31, ప్రజావినికిడి, : వాయుగుండం వ ఋకు పుట్టిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా వర్షం కురుస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ని పలు జిల్లాల్లో వర్షభీభత్సం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన వే ర్వేరు ఘటనల్లో పది మంది ప్రాణాలు కోల్పోయా రు. ఏపిలోని విజయవాడ నగరం మొగల్రాజపురంలో కొండచరియలు విరగిపడి ఐదుగురు మృతిచెందారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడు వాగులో కారు కొట్టుకుపోయి మరో ముగ్గురు మృతి చెందారు. పాఠశాలకు సెలవు ఇవ్వటంతో ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకువస్తుండగా ఈ ఘటన జరిగింది. తెలంగాణలోని కామారెడ్డి జిల్లా నాచుపల్లిలో డిగ్రీ విద్యార్థిని స్వాతి విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందింది. ములుగు జిల్లా తడ్వాయి మండలం నార్లాపూర్ వద్ద పిడుగుపాటుకు మహేశ్ అనే వ్యక్తి మృతి చెందాడు. భారీ వర్షానికి వివిధ జిల్లాల్లో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు మార్గాల్లో వాగులు పోటెత్తడంతో రాకపోకలు స్తంబించి పోయాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ, కాజీపేటలో ఉరుములతో కూడిన వర్షం కురిసింది. రహదారులపైకి వర్షపు నీరు వచ్చి చేరడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. మహబూబాబాద్‌లో ఎడతెరిపి లేని వర్షం కారణంగా గార్ల మండల శివారులో గల పాకాల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వరద కారణంగా గార్ల నుంచి రాంపురం, మద్దివంచతో పాటు పలు తండాలు, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పర్వతగిరి మండలం పెద్ద తండాలో వరద నీరు ఇళ్లలోకి చేరి తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. వానల ధాటికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పెద్దకొత్తపల్లి మండలం గంద్రావుపల్లిలో వర్షానికి ఓ పాత ఇల్లు కూలిపోయింది. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం మల్లేపల్లి వద్ద వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నారాయణపేట మండలం అభంగాపూర్ వద్ద వాగు పొంగింది. ధన్వాడ మండలం మందిపల్లి, పాతపల్లి, ఎమ్మనోనిపల్లి వద్ద వాగులు పొంగి ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దామరగిద్ద మండలంలో పలుచోట్ల వరి సహా ఇతర పంటలు నీట మునిగాయి.

మద్దూరు-బూనీడు మధ్య వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వనపర్తి జిల్లా మదనపురం మండలంలో సరళాసాగర్ జలాశయానికి భారీ ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. అడ్డాకుల మండలం వర్ని వద్ద పెద్దవాగు పొంగి పొర్లుతోంది. జడ్చర్ల మండలంలోని వందపడకల ఆసుపత్రిలోకి భారీగా వర్షం నీరు చేరి రోగులు నానా అవస్థలు పడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, బూర్గంపాడు, దుమ్ముగూడెం, చర్ల, మండలాలను వరుణుడు వదల్లేదు. మధిర నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు నదులు పొంగిపొర్లుతున్నాయి. మధిర- విజయవాడ, మధిర %-% ఖమ్మం మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చింతకాని మండలం పాతర్లపాడు వద్ద వరద నీరు రోడ్డుపైకి చేరడంతో బోనకల్ ఖమ్మం రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామం సమీపంలో వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని మోకు సహాయంతో స్థానిక ప్రజలు కాపాడారు. మధిర మండలం మాటూరు విద్యానగర్ కాలనీలో ప్రధాన విద్యుత్తు లైన్ వైరు తెగి ఇల్లు మీద పడటంతో స్థానికులు తీవ్రభయాందోళనకు గురయ్యారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు శివారు కాలనీల్లోని ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### కొట్టుకుపోయిన వంతెన 40 గ్రామాలు తెగిన సంబంధాలు :

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వరుణుడు బీభత్సం సృష్టించాడు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, బొమ్మలరామారంలో వర్షం దంచికొట్టింది. మిర్యాలగూడలోని విద్యుత్ కార్యాలయం ముందు భాగం నీటితో నిండిపోయింది. త్రిపురారం మండలం బాబుసాయిపేట వద్ద తాత్కాలిక మట్టి వంతెన కొట్టుకుపోయి 40 గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. హుజుర్‌నగర్‌లో డ్రైనేజీలు పొంగి పొర్లి ఇళ్లలోకి మురుగు నీరు చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ముసురు ముసుగులో గ్రేటర్ హైదరాబాద్

:గ్రేటర్ హైదరాబాద్ నగరంపై ముసురు ముసుగేసింది. హైదరాబాద్ నగరంలోనూ పలు ప్రాంతాల్లో ఉదయం వర్షం కురుస్తోంది. భారీగా కురిసిన వానతో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్ బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపూల్‌లో తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నిలిచిన వాననీటితో వాహనదారులు, ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, ఆల్వాల్, మారేడుపల్లి, చిలకలగూడ, ప్యాట్నీ ప్యారడైజ్, బేగంపేట ప్రాంతాలలో వర్షం కురిసింది. కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి వికారాబాద్‌లోని మద్గుల్‌లో చిట్టంపల్లివాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శివసాగర్ ప్రాజెక్టు అలుగుపారుతుండగా సర్పంచ్‌పల్లి ప్రాజెక్టులోకి వరద కొనసాగుతోంది. ఖమ్మంలో అత్యధికంగా 192మి.మి వర్షం రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం జిల్లా యెర్రుపాళెంలో 192..4మి.మి వర్షం కురిసింది. నారాయణపేట జిల్లా మరికెల్‌లో 113.3,దామరగిద్దలో 102.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో 93.7 మి.మి వర్షం కురిసింది. రాష్ట్రంలోని 167కేంద్రాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది.

### అతి నుంచి అత్యంత భారీ వర్షాలు 23 జిల్లాలకు రెడ్ అలర్ట్ ..

తెలంగాణలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని 23జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అదిలాబాద్, కొమరంభీమ్ , నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ , హనుమకొండ, వరంగల్ , సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. వాతావరణ సూచనల నేపథ్యంలో అధికారులు ఈ జిల్లాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు . గ్రేటర్ పరధిలో కూడా ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని సూచిస్తున్నారు.

## మా టార్గెట్ పాతబస్తీ...

నయింనగర్ (హనుమకొండ): ఆగస్టు 31, ప్రజావినికిడి, : 'మా టార్గెట్ పాతబస్తీ. ఓల్డ్ సిటీని న్యూ సిటీగా మార్చాలని పోరాడుతున్నాం... ఎంఐఎం ఆనవాళ్లు లేకుండా చేస్తాం. పాతబస్తీని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం'అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. సంఘ విద్రోహులకు అడ్డాగా మారిన పాతబస్తీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామనే విషయాన్ని మైనారిటీ మోర్చా నాయకులంతా ముస్లింలకు వివరించాలని సూచించారు.హనుమకొండలో శనివారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధాలు, మోసాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌ను మించిపోయిందన్నారు. 'వెయ్యి ఎకరాల్లో జూ ఏర్పాటు చేస్తారట. మరో వెయ్యి ఎకరాల్లో హెల్త్ హబ్ ఏర్పాటు చేస్తారట. వేలాది ఎకరాల్లో ఫోర్త్ సిటీని నిర్మిస్తారట. అసలు ఉన్న భూములన్నీ కేసీఆర్ అమ్ముకున్నడు... మరి ఈ ప్రభుత్వం యాడ నుండి తీసుకొస్తది.?'అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పాలనలో బీజేపీ కార్యకర్తలపై చేసిన అరాచకాలను మర్చిపోలేమని, బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేసే వాళ్లమని చెప్పారు. రాక్షస పార్టీ బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, ఇదంతా కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారమన్నారు. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం ఖాయమని, మాట ముచ్చట కూడా పూర్తయ్యిందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## గురుకులాల్లో ఏమిటీ దుస్థితి?

శంషాబాద్,  ఆగస్టు 31, ప్రజావినికిడి, :

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో గురుకులాల్లో ఇప్పటికే 38 మంది చిన్నారులు చనిపోయారని, మరో 500 మంది ఆస్పత్రుల పాలయ్యారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు.చదువుకోవాల్సిన బాలికలు భోజనం కోసం రోడ్లపై బైఠాయించినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మేల్కొని గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సమస్యలు తెలుసుకోవడానికి శనివారం మధ్యాహ్నం విద్యాశాఖ మాజీ మంత్రి పి.సబితారెడ్డి, భారాస నేత కార్తీక్‌రెడ్డితో కలిసి ఆయన వెళ్లారు. మాజీ మంత్రులను చూసిన విద్యార్థినులు బోరున విలపించారు. వారిని సబితారెడ్డి దగ్గరకు తీసుకుని ఓదార్చారు. అనంతరం పాఠశాల ప్రాంగణం, వంట గదులను, మరుగుదొడ్లను మాజీ మంత్రులు పరిశీలించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్‌తోపాటు టీచర్లలందర్నీ మార్చాలని డిమాండ్ చేశారు. ఇక నుంచి సమస్యలపై నేరుగా తనకు సమాచారమివ్వాలని హరీశ్‌రావు తన వ్యక్తిగత సెల్‌ఫోన్ నంబరును విద్యార్థినులకు ఇచ్చారు.అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ... "బాలికలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. సమస్యల పరిష్కారంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైంది. అన్నం, కూరల్లో పురుగులు వస్తున్నాయంటే తీసేసి తినండని ప్రిన్సిపల్ బెదిరించడం అమానవీయం. గురుకులాల్లో విద్యార్థులను పాములు, ఎలుకలు కరుస్తున్నాయి. ఇప్పటికీ పిల్లలకు కాస్మొటిక్, మెస్ బిల్లులు మంజూరు కాలేదు" అని ఆరోపించారు. అనంతరం పి.సబితారెడ్డి మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా విద్యాశాఖకు మంత్రి లేరంటే పాలన దుస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. విద్యాశాఖ పనితీరుపై కనీసం సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణలో నెలకొందన్నారు.

## కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు పొడిగింపు

కాళేశ్వరం: ఆగస్టు 31, ప్రజావినికిడి, :

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు నెలలు పొడిగించింది. ఈ ప్రాజెక్టులో భారీ అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను వేసింది. ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును అక్టోబర్ నెలాఖరు వరకు పొడిగిస్తూ నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు.రేవంత్ సర్కారు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను వేసింది. కమిషన్ గడువు తొలుత జూన్ నెలలో ముగిసింది. అప్పుడు రెండు నెలలు పొడిగించారు. ఇప్పుడు మరో రెండు నెలలు పొడిగించారు. విచారణ పూర్తి కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే

హైదరాబాద్ ఆగస్టు 31, ప్రజావినికిడి, : రాష్ట్రంలో ఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందులో భాగంగా హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధ విగ్రహం చుట్టూ టూరిజం డెస్టినేషన్ సర్కిల్‌గా అభివృద్ధి చేయాల ని ప్రభుత్వం నిర్ణయిచింది. ట్యాంక్ బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల కు సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృ ద్ధి చేయాలని శనివారం జరిగిన అధికారుల స మావేశంలో రేవంత్‌రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీ సుకున్నారు. ట్యాంక్‌బండ్ ప్రాంతాన్ని భవిష్యత్ లో వరల్డ్‌క్లాస్ టూరిజం హబ్ గా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనుభవమున్న కన్సల్టెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ స్థాయి నమూనా డిజైన్లు తయారు చేయించాలని సూచించారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్ కోర్టులు, వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీలో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.

దేశ విదేశాల్లోని బుద్దిస్టులను ఆకట్టుకునేలా బుద్ధవనంలో ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం నెలకొల్పే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. కొత్త టూరిజం పాలసీ లో భాగంగా తెలంగాణలో చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సిఎం సంకల్పించారు. కేంద్రం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డిపిఆర్‌ను పంపించిందని సిఎం తెలిపారు. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్దిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కైవ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించిందని సిఎం పేర్కొన్నారు. వీటితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళికలో పొందుపరుచనున్నట్టు రేవంత్ అధికారులతో తెలిపారు. అందులో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని టూరిజం, స్పిర్చువల్ డెస్టినేషన్ సెంటర్ గా తీర్చిదిద్దుతామన్నారు.నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేయాలని సిఎం సంకల్పించారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్‌లో విహారించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని సిఎం నిర్ణయించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందిస్తారని సిఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మిస్తారు. ఈ రహదారికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను సిఎం ఆదేశించారు.అదేవిధంగా గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని సిఎం నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడ నివసించే వారు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సిఎం సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు.

# విజయవాడ జలదిగ్బంధం

విజయవాడ: ఆగస్టు 31, ప్రజావినికిడి, :



విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ బాలిక చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారయంత్రాంగంతో శనివారం ఉదయం సమీక్ష నిర్వహించారు.వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా పరిస్థితికి అనుగుణంగా దారి మళ్లించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సహాయక చర్యలకు టెక్నాలజీ వాడుకోవాలని, వాట్సాప్ గ్రూపులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో డ్రోన్లను ఉపయోగించాలని సూచించారు.భారీ వర్షాల కారణంగా విజయవాడ మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద ఈ ఉదయం కొండచరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు పెరిగింది. మృతి చెందిన వారిని మేఘన, అన్నపూర్ణ, లక్ష్మిగా గుర్తించారు. మరో వ్యక్తి పేరు తెలియరాలేదు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొండచరియలు విరిగి పడిన ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. విజయవాడలో గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండచరియలు విరిగిపడగా, పలు ఇళ్లు ధ్వంసం అయ్యాయి. కాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరగడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రకటించారు.





## వివిధ గ్రామాల్లో పూజ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ప్రజావినికిడి,(కేశంపేట):
కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో మఠం శేఖరయ్య పంతులు శివాలయంలో నిర్వహిస్తున్న హెూమం, పూజ కార్యక్రమానికి మరియు తలకొండపల్లి మండలం రామకృష్ణాపురంలో గట్ల కేశవరెడ్డి ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న హెూమ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు కామ్లేకార్ నవీన్ కుమార్,వెంకట్ రెడ్డి, తిర్మల్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గా

### పామ రాజు విజయ్ కుమార్ నియామకం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్ 31 : తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు చేతుల మీదుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూపాల్ పల్లి జిల్లా వాస్తవ్యులు పామరాజు విజయ్ కుమార్ ను నియమిస్తూ నియామక పత్రంను అందచేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, ఆర్కే దేశ్ముక్ కోశాధికారి మంత్రి సునీల్,రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కిరాజు దుర్గాప్రసాద్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విష్ణు దాసు,గోపాలరావు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో కట్టడాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్)
ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన పోలీసులు..సైబరాబాద్ ఈ ఓ డబ్ల్యు వింగ్‌లో కేసులు నమోదు చేసిన సీపీ అవినాష్..నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై కేసు నమోదు..చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుదామ్ష్, బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌పై కేసు..మేడ్చల్-మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులుపై కేసు..హెచ్ఎండిఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్‌లపై కేసు నమోదు..హెచ్ఎండిఏ సిటీ ప్లానర్ రాజ్‌కుమార్‌లపై కేసు నమోదు చేసిన పోలీసులు..హైడ్రా సిఫార్సు మేరకు ఆరుగురు అధికారులపై కేసులు..ఎఫ్ టి ఎల్ లో అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు..

### బ్రాస్ బ్యాండ్ షాపును ప్రారంభించిన

## సొంటి రెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎల్లమ్మబండ మహంకాళి నగర్ లో శ్యామ్ పూజ బ్రాస్ బ్యాండ్ షాపు యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆ షాపును ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి .ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ,శ్యామ్ పూజ బ్రాస్ బ్యాండ్ వ్యాపారం ఎల్లప్పుడూ, లాభసాటిగా సాగుతూ తను తన కుటుంబం అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో ఉండాలని ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ దండే,యువ నాయకులు అన్వర్ విశాల్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### బిజెపి సీనియర్ నాయకులు మునగాల అనిల్ కుమార్..



ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్ట్ 31,
రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల అనిల్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని, వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను, వృద్దులను బయటకు పంపకండి,అలాగే కరెంటు స్థంబాలకు, భారీ చెట్లకు దూరంగా ఉండాలి,పాత పురాతన శిదిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్నటువంటి వారు తక్షణమే ఇండ్లు కాళీ చేసి సురక్షితమైనా ఇండ్లళ్లకు మారాలి. ప్రస్తుత తరుణంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మ్యాన్ హెూల్, వాగులు,వంకల వద్ద, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

## బిజెపి అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అనబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా బిజెపి ఆఫీస్ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ సభ్యత్వ నమోదు పై దిశ నిర్దేశం చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో 12000 పైగా సభ్యత నమోదు చేస్తామని హామీ ఇచ్చాము.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర రాష్ట్ర ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు శ్యామ్ రావు కృష్ణారెడ్డి గోనె మల్లారెడ్డి ఆంజనేయులు శ్రీశైలం యాదవ్ విజయ్ సాయి యశ్వంత్ రెడ్డి వెంకటేష్ నాయక్ సీతారాం రెడ్డి ప్రశాంత్ యశ్వంత్ పటేల్ బాను ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి రాజకుమార్ శేఖర చారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటేపల్లి ఫణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు..: కెఎస్ఆర్



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాటేపల్లి ఫణి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కెఎస్ఆర్ఆయనను శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రసాద్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్,బాబు తదితరులు పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి పి. వెంకటరాంరెడ్డి

## శరత్ చంద్రబాబు రిటర్మెంట్ సందర్భంగా సన్మానం..



ప్రజావినికిడి,(బాలానగర్):
ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్నో ఏళ్ల తరబడి ప్రజలకు చక్కని సేవలను అందించి పదవి విరమణ పొందుతున్న బాలానగర్ ఎంపీడీవో దండు శరత్ చంద్రబాబును సహృదయ శీలిగా ఫరూక్ నగర్ మాది జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి కొనియాడారు. శనివారం దండు శరత్ చంద్రబాబు పదవి విరమణ సందర్భంగా బాలానగర్ మండల కార్యాలయానికి వెళ్లి ఆయనకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఆయన వెంట ఎంపీటీసీల సంఘం నాయకులు భీష్మ రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న దండు శరత్ చంద్రబాబు విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి ఉద్యోగాన్ని చేశారని అన్నారు.ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు సామాజిక బాధ్యతలతో లయన్స్ క్లబ్ ద్వారా అదేవిధంగా ఆధ్యాత్మిక రీతిలో దేవాలయాలకు విరాళాల రూపంలో ఎన్నో సేవలు చేశారు. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర నాయకులు భీష్మ రామకృష్ణ మాట్లాడుతూ శరత్ చంద్రబాబు లాంటి అధికారులు ఈ సమాజంలో అరుదుగా ఉంటారని వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్

## ట్రాస్మా ఆధ్వర్యంలో జాతీయ జనరల్ బాడీ మీటింగ్

ప్రజావినికిడి,(నాగోల్):
తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రాస్మా ఆధ్వర్యంలో శనివారం నాడు నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్లో జాతీయ సదస్సు జనరల్ బాడీ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రక్షణ శాఖ మంత్రి సలహాదారులు ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి,ఎమ్మెల్సీ ప్రొఫెసర్. కోదండరాం,ఆల్ ఇండియా ఆల్ ఇండియా ఫౌండర్ డాక్టర్ సుదర్శనాచార్య, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ యువత స్టార్ట్ అప్ లో 2016 సంవత్సరంలో 450 గా ఉన్న సంఖ్య ఈనాడు లక్షా 40 వేలకు చేరింది. వారి సృజనాత్మకత ద్వారా అభివృద్ధికి పాటుపడుతున్నారని వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న మేము ప్రభుత్వపరంగా ముఖ్యంగా ఇస్రో కార్యక్రమాల ద్వారా పూర్తి సహకారాన్ని అందిస్తామని వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇస్తూ ట్రాస్మాను అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ, పాఠశాలల పాత్ర తెలంగాణ విద్యారంగంలో కార్పొరేటర్ వ్యవస్థను కట్టడి చేయడం ప్రభుత్వపరంగా పూర్తి సహకారం బడ్జెట్ పాఠశాలల కు ట్రాస్మా అందేందుకు తన వంతు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఆల్



ఇండియా ఆల్ ఇండియా ఫౌండర్ డాక్టర్ సుదర్శనాచార్య మాట్లాడుతూ దేశంలో 20 కోట్ల మంది విద్యార్థులు విద్యార్థులు ఉన్నారని వారందరినీ విలువలతో కూడిన విద్యా ద్వారా పరివర్తన తెచ్చి అబ్దుల్ కలాం సూచించిన లక్ష్యాలకు లక్ష్యాలతో 2047 లక్ష్యంగా భారతదేశాన్ని విశ్వగరువుగా చేసుకునే బాధ్యత మనందరి పైన ఉందని ఆకాంక్షించారు. అనంతరం ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ మాట్లాడుతూ సమాజ నిర్మాణం దేశ భవిష్యత్తు భారత పౌరులకు భావిభారత పౌరులకు తీర్చిదిద్దే కేవలం విద్యాసంస్థలకే మాత్రమే సాధ్యమని తెలుపుతూ,విచ్చేసిన విద్యాసంస్థల యాజమాన్యులకు అభినందనలు తెలుపుతూ పలు సూచనలు ఇచ్చారు. ట్రాస్మా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపుగా ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల వారీగా 1500 మంది




కరస్పాండెంట్లు పాల్గొన్నారని తెలిపారు.బడ్జెట్ పాఠశాలలకు మేము అందుబాటులో ఉండి జిల్లాల వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 34 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని,పదివేల పాఠశాలలో 30 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని విద్యారంగంలో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. గురువేవందనం మీద ఒక నృత్య ప్రదర్శన నిర్వహించారని అన్నారు. విజయవంతంగా ట్రాస్మా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా ప్రెసిడెంట్ కె. పాపిరెడ్డి, ట్రెజరర్ కే. శ్రీకాంత్ రెడ్డి, స్పోక్ పర్సన్ సిహెచ్ రామచందర్,అడ్వైజర్ అనంతరెడ్డి,ఆల్ డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి అధికారులు పేద మధ్యతరగతి కుటుంబాల

## ఇళ్లు కులకొట్టడం సరికాదు..

### అధికారులను ప్రశ్నించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):కొత్తపేట డివిజన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు అంటూ పేద,మధ్యతరగతి కుటుంబాల నివాసాలను కులగొట్టడానికి వచ్చిన జిహెచ్ఎంసి అధికారులను అడ్డుకున్న స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పేద మధ్యతరగతి కుటుంబాల ఇండ్లను కులగొట్టడం సరికాదని ఈ ప్రభుత్వానికి అధికారులకు దమ్ముంటే ఇదే ఎల్బీనగర్ నియోజక వర్గ పరిధిలో అనేకమైన అక్రమ షెడ్ల నిర్మాణాలు వున్నాయని,పెద్ద పెద్ద రాజకీయ నాయకులు మంత్రులు, ఎమ్మెల్యేలు,పెద్ద పెద్ద వ్యాపారవేత్తల నిర్మాణాలు కూడా వున్నాయని ఈ ప్రభుత్వానికి జిహెచ్ఎంసి అధికారులకు అంత చిత్తశుద్ధి వుంటే ముందుగా వాటిని కూల్చి వాటిపైన చర్యలు తీసుకోవాలని, అంతే కానీ సామాన్య ప్రజల మీద కాదని హెచ్చరించారు.వెంటనే పేద ప్రజలు మధ్యతరగతి కుటుంబాల ఇండ్లపై కూల్చడానికి తీసుకుంటున్న చర్యలను ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తమని కార్పొరేటర్ పవన్ కుమార్ అధికారులకు తెలియజేశారు.

## 33వ డివిజన్ ఇంద్రన్న కాలనీలో నిజాంపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో

# నిర్మాణాలు కూల్చివేత..

### అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి చర్యలు చేపడుతున్నారు.. పాలబిందెల శ్రీనివాస్





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ 33వ డివిజన్ పరిధిలోని ఇంద్రన్న కాలనీ నిజాంపేట్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లను కూల్చడం జరిగింది. ఈ అకాల కూల్చివేతలను సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఇంద్రన్న కాలనీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని, ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది కనుక ఇంద్రసేన రెడ్డి జ్ఞాపకర్థం ఇంద్రన్న కాలనీ అని పేరు పెట్టారని వారు గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలు గత 25 సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తూ వున్నారు అని, ఇక్కడి వారికీ వారి స్థలానికి సంబందించిన అని పత్రాలు వున్నాయి అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేద, మధ్యతరగతుల ఇల్లులు కూల్చడం అనేక అనుమానాలకు తావు ఇస్తుంది అని వారు అనుమానం వ్యక్తం చేశారు. రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చు కోవడానికి ఇలాంటి చర్యలు చేపడుతున్నారని..స్థానిక ప్రజలు అనుకుంటున్నారు అని వారు అన్నారు. శ్రీమంతుని కొట్టలేక ఇలా పేద, మధ్యతరగతి ప్రజల పై పడడం సిగ్గుచ్చేటు అని వారు అన్నారు. కనుక ఇక ముందు ఇలాంటి చర్యలు చేపడితే తగిన బుద్ధి చెపుతాము అని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఇంత జరుగుతున్న స్థానిక కార్పొరేటర్ గాని స్థానిక కాంగ్రెస్ నాయకులు గాని రాకపోవడం గమనార్హం.





## పటాన్ చెరు ఏరియాలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటన..



ప్రజావినికిడి,(సంగారెడ్డి):ఆగస్టు 31,
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్య టన చేపట్టారు. అక్కడి సాకి చేరువులో ఇప్పటికే 18 అక్రమ కట్టడాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. సాకి చెరువు ఎఫ్టీఎల్ విస్తీర్ణం 135 ఎకరాలు కాగా పదుల ఎకరాల్లో చెరువు కబ్జాకి గురైనట్టు కమిషనర్ దృష్టికి వచ్చింది. ఇన్‌కోర్ సంస్థ నిర్మించిన అపార్ట్ మెంట్లను రంగనాథ్ పరిశీలించారు. స్థానికంగా ప్రవహించే నక్క వాగు భఫర్ జోన్ వద్ద కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఫిర్యాదులు చేయడంతో ఆ నిర్మాణాలపై అధికారుల నుంచి రంగనాథ్ వివరణ కోరారు. మియాపూర్ అక్రమ కట్టడా లపై రెవెన్యూ అధికారుల కొరడా ఝుళిపించారు. అక్కడి చెరువులో అక్రమ కట్టడాలు చేసిన బిల్డర్‌పై కేసు నమోదు చేశారు. మ్యాప్స్ ఇన్ఫ్రా యజమాని సుధాకర్ రెడ్డి పైన కేసు నమోదు చేశారు.
రెవెన్యూ అధికారులు. మ్యాప్స్ కంపెనీ సుధాకర్ రెడ్డితో పాటు పలువురుపై కేసులు నమోదు చేశారు హైడ్రా సిఫార్సుల మేరకు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.
ఎర్రగుంట చెరువులో ఆక్రమనలు చేసి బహుళ అంతస్తుల భవనాలను నిర్మించినట్లు గుర్తించారు. ఈర్ల చెరువులో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించిన ముగ్గురు బిల్డర్స్ పై కేసులు నమోదయ్యాయి.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భూదేవిహిల్స్ లో 500 కోట్ల అక్రమ భారీ భూదందా..







ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కి సంబంధించిన సర్వే నెంబర్లు 374 మరియు 221 నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని మూసాపేట్ సర్వే నెంబర్లు 183,184, 186,187,188,189, 190 లో ఉన్న 100 ఎకరాలు భూమిని సొసైటీకి చెందిన భూమి అంటూ పరికి చెరువు ఎఫ్టిఎల్/ బఫర్ జోన్ కి సంభందించిన కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెంచర్ చేసి అమాయక పేద ప్రజలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న బాలకృష్ణ అనే వ్యక్తి తప్పుడు పత్రాలను చూపించి అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తూ అక్రమంగా వందల కోట్లు దందుకుంటున్నాడు. ఈ యొక్క భారీ కుంభకోణం వెనుకున్న పెద్దలు ఎవరో తేల్చి నిజ నిజాలు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ఇప్పటికైనా కలెక్టర్ , ఆర్డిఓ,ఎమ్మార్వో మరియు హైడ్రా కమిషనర్ స్థానిక ప్రజలు మోసపోక ముందే తప్పుడు పత్రాలు చూపించబోతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హైడ్రా కూల్చివేతలను ఖండించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..

**తనను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మండిపాటు..**

**రాజకీయ కక్షతోనే కూల్చివేతలని వ్యాఖ్య**

**తనపై చేస్తున్న కుట్రను న్యాయ పరంగా తిప్పి కొడతానని స్పష్టీకరణ..**

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..**



ప్రజావినికిడి (రాజేంద్రనగర్),ఆగస్టు 31,
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన కూల్చివేతలు రాజకీయ పరమైన కూల్చివేతలుగా గోచరిస్తున్నాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పట్టా భూముల్లో నిర్మించుకున్న నిర్మాణాలను రాజకీయ కక్షతో కూల్చి వేశారని ఆయన మండిపడ్డారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అప్పాచెరువు సమీపంలో హైడ్రా కూల్చివేతలను ఆయన ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా వ్యవహరించి నిర్మాణాలను కూల్చివేయడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తమ తాతల కాలం నుంచి వస్తున్న భూముల్లో చేపట్టిన నిర్మాణాలను అక్రమ నిర్మాణాలుగా ఎలా నిర్ణయిస్తారని ఆయన మండిపడ్డారు. గత 1980 నుంచి తమకు ఈ భూములు తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్నాయని అన్నారు. ఈ భూమి పట్టా మరియు మెట్ట భూమి అని సర్వేనెంబర్ 88,89 లో విస్తరించి ఉందన్నారు. ఇలాంటి భూములు అప్పాచెరువు ఆఫ్టల్ కు సంబంధించి ఇప్పటి వరకు ఏనాడూ నోటీసు కానీ బౌండరీ మార్కింగ్ కానీ చేయలేదు. వారసత్వంగా వచ్చిన భూములలో సైతం నిర్మాణాలు చేపడితే ఎలా కూల్చివేస్తారని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయ కక్షలను పెంచుకొని ఎలాగైనా తమను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. ఈ నిర్మాణాలను పేదలు కూడా నిర్మించుకున్నారని వారు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను ఎలా కూలుస్తారని ఆయన ఆవేదన చెందారు. తమ తండ్రి శ్రీశైలం రెడ్డికి తాతల కాలం నుంచి వచ్చిన స్థలంలో రెండు షెడ్లను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ విషయంపై అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని న్యాయపరంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తానని అన్నారు. ఓ ప్రజాప్రతినిధిగా ఉన్న తనకే ఇలాంటి సమస్య వస్తే సామాన్యుడి పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. నిబంధనలలో ఎక్కడ మీరకుండా నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అయినా కొందరు రాజకీయ లబ్ధి కోసం తనని ఎదుర్కోలేక ఇలాంటి చేష్టలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. తన స్థలంపై వచ్చిన తప్పుడు ఆరోపణలపై ప్రభుత్వ భూమిని కబ్జా చేశాను అని తప్పుడు ప్రచారాల పై తాను కోర్టును ఆశ్రయిస్తానని,సదరు రాజకీయ నాయకులపై మీడియా సంస్థలపై కోర్టులోనే పోరాడుతానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేష్టలతో ప్రజలు విసిగిపోయారని,ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. కేవలం హైడ్రా పేరుతో ప్రజలను బ్లాక్‌మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ చేష్టలు ఎప్పటికీ సరైనవి కావని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎండగట్టి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

### : శంభీపూర్ క్రిష్ణ...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,కాలనీ సభ్యులు,సంఘ సభ్యులు శనివారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాలలో తరచూ డ్రైనేజ్ ఓవర్ ఫ్లోతో దుర్వాసన,దోమల వృద్ధితో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని సమస్యలకు గల కారణాలు తెలుసుకొని శాశ్వత పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

## మహిళలపై నేరాల కేసుల్లో సత్వర న్యా యం అవసరం

న్యూఢిల్లీ:ఆగస్టు 31, ప్రజావినికిడి, :
మహిళలపై నేరాల కేసుల్లో సత్వర న్యా యం అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. అది మహిళలకు వారి భద్రతపై మరింత భరోసా ఇస్తుందని ప్రధాని సూచించారు. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సమక్షంలో జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ మహాసభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, దేశ ప్రజలు సుప్రీం కోర్టుపై గాని, న్యాయవ్యవస్థ పై గాని ఎన్నడూ అపనమ్మకం వ్యక్తం చేయలేదని స్పష్టం చేశారు. ఆత్యయిక స్థితిని 'చీకటి' కాలం గా ప్రధాని అభివర్ణిస్తూ, ప్రాథమిక హక్కుల పరిరక్షణలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని తెలియజేశారు. జాతీయ భద్రత వ్యవహారాల గురించి మోడీ ప్రస్తావిస్తూ,జాతీయ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను పరిరక్షించిందని చెప్పారు. కోల్‌కతాలో ఒక డాక్టర్‌పై హత్యాచారం, ఠాణెలో ఇద్దరు కిండర్‌గార్టెన్ బాలికలపై లైంగిక దాడి ఆరోపణల నేపథ్యంలో మోడీ మాట్లాడుతూ, మహిళలపై అత్యాచారాలు, పిల్లల భద్రత సమాజానికి అమిత ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. 'మహిళలపై అత్యాచారాల కేసుల్లో ఎంత త్వరగా న్యాయం జరుగుతుందోసగం జనాభాకు వారి భద్రత గురించి మరింత భరోసా దక్కుతుంది' అ ని ప్రధాని అన్నారు. మహిళలపై నేరాల కట్టడికి సంబంధించి అనేక కఠిన చట్టాలు ఉన్నాయని, సత్వర న్యాయం సాధనకు క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ మధ్య మెరుగైన సమన్వయం ఉండడం అవశ్యమని మోడీ చెప్పారు. 'న్యాయవ్యవస్థకు వెన్నెముక' జిల్లా న్యాయవ్యవస్థ అని, అందువల్ల అది చట్టబద్ధ పాలనలో కీలక భాగం అయిందని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డివై చంద్రచూడ్ శనివారం చెప్పారు. న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన 'జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ మహాసభ'లో జస్టిస్ చంద్రచూడ్ ప్రసంగిస్తూ, న్యాయం అన్వేషణలో పౌరుడు ముందుగా సంప్రదించేది జిల్లా న్యాయవ్యవస్థనే అని చెప్పారు. 'జిల్లా న్యాయవ్యవస్థ చట్టబద్ధ పాలనలో కీలక అంతర్భాగం' అని ఆయన పేర్కొన్నారు. 'ఎన్‌జెడిజి(జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్)లోనిడేటా వెల్లడించే మౌలిక వాస్తవం ఏమంటే జిల్లా న్యాయవ్యవస్థ పౌరులకు మొదటి సంప్రదింపుల స్థానమే కాకుండా చివరిది కూడా అని ఆయన చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బీజేపీ కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

## ఉద్రిక్త వాతావరణం..




ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్): మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు.అప్ప చెరువు ఎఫ్‌టీఎల్ నిర్మించిన షెడ్లు, ఇండస్ట్రీస్ నేలమట్టం చేశారు.భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు తొలగించారు.అయితే కనీసం నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశారంటూ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆందోళనకు దిగారు.

బీజేపీ కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలు కూల్చివేత..ఉద్రిక్త వాతావరణం..

హైదరాబాద్.. నగరవ్యాప్తంగా హైడ్రా అధికారులు ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతున్నారు. అక్రమ నిర్మాణాలు కనపడితే చాలు బుల్డోజర్లతో దూసుకెళు_న్నారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తూ చర్యలు చేపడుతున్నారు. అయితే హైడ్రా విషయంలో తెలంగాణ వ్యాప్తంగా మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది మంచి పని చేస్తున్నారంటూ ప్రశంసిస్తుంటే, మరికొంత మంది పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.బీజేపీ, బీఆర్ఎస్ నేతలు సైతం పేదల ఇళ్లు కూల్చవద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. అయినా సొంత పార్టీ నేతలు,ప్రతిపక్ష నేతలు అనే తేడా లేకుండా చెరువుల పరిరక్షణే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు వెళ్తోంది.ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల్లో ఎక్కడ కట్టడాలు కనిపించినా సరే కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తోంది.తాజాగా మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు.అప్ప చెరువు ఎఫ్‌టీఎల్ నిర్మించిన షెడ్లు, ఇండస్ట్రీస్ నేలమట్టం చేశారు.భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు తొలగించారు.అయితే కనీసం నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశారంటూ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆందోళనకు దిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందంటూ ఆయన మండిపడ్డారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలుస్తారంటూ ఆయన నిరసనకు దిగడంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మరోవైపు రంగారెడ్డి జిల్లా గగన్ పహాడ్ అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో ఉద్రిక్తత నెలకొంది.అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తుండగా హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆందోళనకు దిగారు. ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తున్నామని, ఇళ్లను కూల్చేందుకు తాము అంగీకరించమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.భారీ బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలు కూల్చివేశారు.

# వరదలతో అప్రమత్తం



ప్రజావినికిడి, అమరావతి ఆగస్టు 31: భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు..నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు.హుద్ హుద్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు.

# ఊపిరితిత్తుల వ్యాధితో ఎయిమ్స్‌లో చేరిన ఏచూరి



న్యూఢిల్లీప్రజావినికిడి, ఆగస్టు 31: ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని శనివారం పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఐసియులో చికిత్స పొందుతున్న ఏచూరి కోలుకుంటున్నారని వారు చెప్పారు. 72 ఏళ్ల సీతారాం ఏచూరి నుమోనియా తరహా ఛాతీ ఇన్ఫెక్షన్‌తో గస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ఆయన వ్యాధి వివరాలను ఆసుపత్రి వెల్లడించలేదు. ఆయన వైద్య నిపుణుల బృందం పర్యవేక్షణలో ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతున్నారని సిపిఎం ఒక ప్రకటనలో తెలిపింది. ఏచూరికి ఇటీవలే క్యాటరాక్ట్ ఆపరేషన్ జరిగింది.

# సెప్టెంబర్‌లో భారీ వర్షాలకు అవకాశం

### భారత వాతావరణ విభాగం అంచనా

న్యూఢిల్లీప్రజావినికిడి, ఆగస్టు 31: సెప్టెంబర్‌లో దేశలో సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే వాయువ్య భారతదేశం, దాని పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.కొన్ని ప్రాంతాల్లో వరదుల కూడా సంభవించే అవకాశాలుఉన్నట్టు అంచనా వేసింది. దీర్ఘకాల సగటు వర్షపాతం 167మి.మీలో 109 శాతంగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు శనివారం నాడు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వాతావరణ శాఖ అంచనాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.సెప్టెంబరులో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిసర ప్రాంతాలు సహా వాయువ్య భారతదేశంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల వరదలు రావొచ్చని , కొండచరియలు, మట్టి దిబ్బలు విరిగి పడే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. అందుకే ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సెప్టెంబరులో ప్రతివారానికొకసారి బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణుల ఏర్పడే అవకాశం ఉందని. ఇవి పశ్చిమ వాయువ్య దిశగా రాజస్థాన్ వైపు వెళ్లొచ్చని, అలాగే హిమాలయాల వైపు మారొచ్చు అని , ఈ అల్పపీడన ద్రోణుల వల్ల దేశవ్యాప్తంగా గణనీయమైన మొత్తంలో వర్షాలు కురుస్తాయి వివరించారు.



# నందిగామలో పొంగిన వాగు...

### హైదరాబాద్-విజయవాడ వాహనాలు దారి మళ్లింపు

### వాహనాలను దారి మళ్లించడంతో కోదాడ వద్ద ట్రాఫిక్ జామ్

ప్రజావినికిడి, అమరావతి ఆగస్టు 31: ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద వాగు పొంగుతుండటంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలను మళ్లిస్తున్నారు. ఈ రోడ్డు నిత్యం వాహనాలతో హడావుడిగా కనిపిస్తుంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నందిగామ వద్ద వాగు పొంగింది. జాతీయ రహదారి పైకి నీరు చేరింది. దాంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను ఖమ్మం వైపు, నార్కట్ పల్లి - అద్దంకి రహదారికి మళ్లించారు. దీంతో కోదాడ - జగ్గయ్యపేట మధ్య ట్రాఫిక్ జామ్ అయింది.

# రాష్ట్రంలో డెకాయిట్ల పాలన

## జగదీష్ రెడ్డి




నల్గొండ ఆగస్టు 31, ప్రజావినికిడి, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనడం చేతకాని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై పడి ఏడుస్తున్నారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.. డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వారు మీవాళ్లయితే, కేసీఆర్ పదేళ్లు ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి అన్నారు. నేడు ఆయన నల్గొండలో మీడియాతో మాట్లాడుతూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి తన భాషను మార్చుకుంటే మంచిదని హితవు పలికారు. మీకంటే వెనుక వచ్చినవాడు మీకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి పదవి గుంజుకుంటే చూస్తూ ఊరుకున్న చేతకాని దద్దమ్మగా ఉత్తమ్ ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే రేవంత్‌కు పడ్డ చివాట్లు మీకు తప్పవని ఉత్తమ్‌ను హెచ్చరించారు. ఆయన ఇలాగే తిడుతుంటే చీవాట్లు పడతాయని, కానీ ఆయన ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరన్నారు. రాష్ట్రంలో డెకాయిట్ల పాలన సాగుతోందని విమర్శించారు. తెలంగాణలో ఎక్కడకు వెళ్లినా అధికార పార్టీ వారి కమీషన్లు, దోపిడీ గురించే ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. తమ హయాంలో రైతులకు ఇబ్బందులు లేకుండా నీటిని, విద్యుత్‌ను అందించామన్నారు. కానీ ఇప్పుడు నీటి కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయన్నారు.

సాగునీటి కోసం ధర్నాలు కొనసాగితే యాసంగి నాటికి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరగలేరని హెచ్చరించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ విఫలమయ్యారని వ్యాఖ్యానించారు. బాధ్యతలు చేతకాకుంటే మంత్రి పదవిపై ఆయన పునరాలోచన చేయాలన్నారు. కాళేశ్వరం నుంచి నీటిని అందించకుంటే కాంగ్రెస్ వారికి రైతులతో దెబ్బలు తప్పవన్నారు. రైతుల సమస్యలపై కేసీఆర్ త్వరలో కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు.

# మేము ఆ భూమి కొనలేదు..


## ముంబయి సినీ నటి కేసులో కీలక మలుపు.!





ప్రజావినికిడి, అమరావతి ఆగస్టు 31: ముంబయికి చెందిన సినీ నటిపై అక్రమ కేసు వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆమెపై వైఎస్సార్సీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదులో కీలక సాక్షిగా పేర్కొన్న కృష్ణా జిల్లా మొవ్వ మండలం కోసూరుకు చెందిన మాజీ సర్పంచ్ నాగేశ్వరరాజు అసలు ఆ వ్యవహారంతో తనకు సంబంధమే లేదని తేల్చేశారు. తనతో పాటు, తన అల్లుడు బోరుకాటి భరత్‌కుమార్ ఆధార్ కార్డులను విద్యాసాగర్ దుర్వినియోగం చేసి, ఆ కేసులో అన్యాయంగా ఇరికించారంటూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజయవాడ పోలీసు కమిషనర్‌కూ లేఖ రాశారు.జగ్గయ్యపేటలో తన ఐదెకరాల భూమిని కాదంబరీ జత్వానీకి విక్రయించినట్లు ఆమె ఫోర్జరీ పత్రాలు సృష్టించారన్నది కుక్కల విద్యాసాగర్ చేసిన ప్రధాన అభియోగం. ఆ భూమిని నాగేశ్వరరాజు, ఆయన అల్లుడు భరత్‌కుమార్‌లకు ముంబయి నటి అమ్మజూపారని, వారి నుంచి అడ్వాన్సుగా 5 లక్షల రూపాయలు సైతం వసూలుచేశారని ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విద్యాసాగర్ పేర్కొన్నారు. వారిద్దరినీ సాక్షులుగా చేర్చారు. అప్పట్లో ఈ కేసులో నాగేశ్వరరాజు, భరత్‌కుమార్‌ల వాంగ్మూలాలను ఇబ్రహీంపట్నం పోలీసులు రికార్డు చేశారు. అయితే తమకు ఎవరూ ఆ భూమిని అమ్మజూపలేదని, తామెవరికీ అడ్వాన్స్ కూడా ఇవ్వలేదని తాజాగా చేసిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. ఇందంతా చూస్తుంటే ముంబయి నటిపై పోలీసులు ఎంత అన్యాయంగా కేసు పెట్టారో అర్థమవుతోంది. కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, విద్యాసాగర్ తండ్రి కుక్కల నాగేశ్వరరావు తమకు సన్నిహితులని, ఆయనపై తమకెంతో గౌరవముందని, కానీ ఆయన కుమారుడు విద్యాసాగర్‌తో తమకెలాంటి సంబంధాలు లేవని నాగేశ్వరరాజు కూచిపూడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టంచేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖల కోసం తమ ఆధార్ కార్డుల నకళ్లను కుక్కల నాగేశ్వరరావు దగ్గర వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన గొరిపర్తి శ్రీనివాసరావుకు అందజేశామని, వాటిని దుర్వినియోగం చేసి ఆ కేసులో తమను ఇరికించారని నాగేశ్వరరాజు పేర్కొన్నారు.“నేను, నా అల్లుడు భరత్‌కుమార్ ముంబయి నటి నుంచి ఐదు ఎకరాలు కొన్నట్టు, 5 లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా చెల్లించినట్టు మా ఆధార్‌కార్డులను ఉపయోగించి నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ విషయం మాకు పోలీసులు, మీడియా ద్వారా తెలిసింది. మేం ఆ భూమిని కొనలేదు. అడ్వాన్స్ కూడా ఏమీ ఇవ్వలేదు. విద్యాసాగర్, శ్రీనివాసరావు కలసి మమ్మల్ని ఆ కేసులో ఇరికించారు. వారు చేసిన పనికి మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. వారిద్దరిపైన చర్యలు తీసుకోండి. ఈ కేసుతో మాకు సంబంధం లేదు. మాకు న్యాయం చేయండి” అని నాగేశ్వరరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయవాడ సీపీకి చేసిన ఫిర్యాదులోనూ ఈ విషయాలను ప్రస్తావించారు. చిందా నాగేశ్వరరాజు ఫిర్యాదుచేశారని, కానీ అది కూచిపూడి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన వ్యవహారం కాకపోవడంతో కేసు నమోదుచేయలేదని కూచిపూడి ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. నాగేశ్వరరాజు కంప్లైంట్?పై విజయవాడ పోలీసుల్ని, న్యాయనిపుణుల్ని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్టు కృష్ణా జిల్లా పోలీసులు తెలిపారు.

# నట సింహం



## 50 సంవత్సరాల సినీ ప్రయాణం

**1974 సంవత్సరం ఆగష్టు 30న మొదలైన నందమూరి బాలకృష్ణ నట ప్రయాణం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో సెప్టెంబర్ 1న వేడుక**

**1974 సంవత్సరం ఆగష్టు 30న మొదలైన నందమూరి బాలకృష్ణ నట ప్రయాణం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో సెప్టెంబర్ 1న వేడుక నిర్వహించనున్న విషయం తెలిసిందే. నటనలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నటులు చాలామంది ఉండి ఉంటారు. కానీ ఇప్పటికీ కథానాయకుడిగా కొనసాగుతూ ఉండడం బాలకృష్ణ ప్రత్యేకతగా నిర్వాహకులు భావించి ఉంటారు. ఇక్కడ నా వ్యాస ఉద్దేశ్యం ఆయన ఈ 50 ఏళ్లలో నటించిన సినిమాల ప్రత్యేకత గురించి కాదు, ఆయన "రెండోవైపే".**

### ట్రోలింగ్ బారినపడినా..

సోషల్ మీడియాలో లైకుల కోసం విన్యాసాలు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారు, కామెంట్లు రావడం లేదని కుమిలిపోయేవారు, నెగిటివ్ కామెంట్స్ వస్తున్నాయనో, ట్రోలింగ్ చేస్తున్నారనో మనోవ్యధకు గురై మంచం పట్టేవారి గురించి ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదు. ఇలాంటి వారందరూ తెలుసుకోవాల్సింది, చూడాల్సింది బాలకృష్ణ రెండోవైపే. ఎందుకంటే ఇప్పుడు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న అబద్ధాలు, అర్ధ సత్యాలకు అమరులైన దేశనాయకుల నుంచి నటులు, ప్రముఖుల అందరికంటే ముందే వీటి బారినపడి బాలకృష్ణ వ్యక్తిత్వ హననానికి గురయ్యారు. సెల్‌ఫోన్లలో ఎస్ఎంఎస్‌లు మొదలైనప్పుడే దారుణంగా ట్రోలింగ్‌కు గురైన ఏకైక వ్యక్తి బాలకృష్ణ. కేవలం అతడి వ్యక్తిత్వాన్ని కించపరచడానికి, ప్రతిష్టను దెబ్బతీయడానికి, కనీస జ్ఞానం, అవగాహన లేని వ్యక్తిగా ప్రజలముందు నిలపెట్టడానికి, అతని అభిమానులు అని చెప్పుకోవడానికే సమాజంలో సంకోచించే పరిస్థితి కల్పించడానికి కొందరు వ్యక్తులు ఈ దుష్ప్రచారం పనికట్టుకొని చేశారు. ఓ సమయంలో అభిమానులు కూడా అవి ఎంతోకొంత నిజమేనేమో అని భావించే పరిస్థితి కొచ్చారు. అయితే, తనమీద దారుణమైన కథనాలు పుట్టిస్తున్నా, ట్రోలింగ్‌లు జరుగుతూ ఉన్నా బాలకృష్ణ కుంగిపోవడం, బాధపడటం కాదు కదా కనీసం స్పందించలేదు.


### ఎదిగిన కొద్దీ ఒదగమని...

తన సహనటులు చార్టర్డ్ ఫ్లయిట్స్‌లో విహారాలు చేస్తున్నా, నిన్న మొన్నటి కుర్రహీరోలు బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించడం తమ హక్కుగా భావిస్తున్నా, నేటికీ సినిమా షూటింగ్‌లకి ఎకానమీ క్లాస్‌లో విమాన ప్రయాణం చేస్తున్న నటుడు బాలకృష్ణ. టి.వి. సీరియల్ నటులు కూడా కారవాన్ వాహనంలో సేదదీరటానికి తహతహలాడుతుంటే ఇప్పటికీ టేబుల్ ఫ్యాన్ పెట్టుకొని చేతిలో పుస్తకంతో కుర్చీలో సేదతీరే బాలకృష్ణ నుంచి నేర్చుకోవాల్సింది... ఎదిగిన కొద్దీ ఒదగడం అనేది మాటల్లో కాదు ఆచరణలో ఉండాలనే. ఇచ్చిన దానం గురించి, చేసిన సాయం గురించి తనకు తానుగా ఏనాడూ చెప్పుకోకపోవడం బాలకృష్ణ లక్షణం. కేవలం సినిమా నటుడిగానే కాదు... దశాబ్దాల పాటు అధికారం తమ కుటుంబంతో కొనసాగుతున్నప్పటికీ అవినీతి, అధికార దర్పం కాదు కదా కనీసం ఆ ఆలోచనలు కూడా దరిచేరనివ్వలేదు. పెద్ద పేరున్న సినిమా నటుల నుండి గల్లీ లీడర్ల వరకు ప్రైవేటు సైన్యంలా బౌన్సర్లను రక్షణ పేరిట వెంటేసుకుని తిరగడం స్టేటస్ సింబల్‌గా భావిస్తున్న ప్రస్తుత సమయంలో ఏకకాలంలో ఎన్నో పాత్రలు, మరెన్నో కార్యక్రమాలు నిజ జీవితంలో పోషిస్తున్న బాలకృష్ణ తనకు తానే రక్షకుడు.

### చిన్నపిల్లల మనస్తత్వానికి ప్రతిరూపం

ఎవరూ జీవితంలో పరిపూర్ణులు కారు. ఏ ఒక్కరూ విమర్శలకు అతీతులు కాలేరు. ఆ రెంటి మధ్య ఉన్న జీవన గమనం ఎలా ఉన్నది, దాని నుంచి మనమేం నేర్చుకోగలం అన్నదే ముఖ్యం. తన సహనటుడు మెగాస్టార్‌గా ప్రశంసలందుకుంటున్న చిరంజీవి నుంచి తన ప్రస్తుత చిత్రంలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీడియోల్ వరకు ఆయన్ని దగ్గర నుంచి పరిశీలించిన అనేకమంది చెప్పేది... బాలకృష్ణ చిన్న పిల్లల మనస్తత్వం కలవాడని.. అది నూరుపాళ్ల నిజం. 'ఏ ఈర్ష్య, ద్వేషం, అసంతృప్తి, అహం లేకుండా పూర్తి తృప్తితో జీవితాన్ని ఆస్వాదించడం చిన్న పిల్లల లక్షణం'. అదే బాలకృష్ణ నైజం.

*(బాలకృష్ణ 50 వసంతాల నట ప్రయాణంపై వేడుక సందర్భంగా)*




### పైకి చెప్పుకోని వితరణశీలి..

బురదజల్లడమే పనిగా పెట్టుకున్న అల్పులు అలా కాలం దొర్లిస్తూ ఉండగానే మెజారిటీలు పెంచుకుంటూ ముచ్చటగా మూడోసారి హిందూపురం నుంచి శాసన సభ్యుడిగా గెలుపొందారు. తన తండ్రి ఆశయాల కొనసాగింపుగా తల్లిపేరుమీద ఏర్పాటైన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఎందరో చిన్నారుల ప్రాణాలను నిలబెట్టి వారి గుండెల్లో దేవుడిగా నిలిచాడు. అసలు మాట్లాడడమే రాదని ట్రోలింగ్‌లకు గురైనవాడు "నేను మీకు తెలుసు, నా స్థానం మీ మనసు" అంటూ అనితర సాధ్యం అనేంతగా మెప్పించి దేశంలోనే అత్యంత ఆదరణ పొందిన టాక్‌షోగా తన "అన్‌స్టాపబుల్"ని నిలిపాడు. ఇప్పుడు క్లబ్‌లు, పబ్బులే కాదు, క్రికెట్ స్టేడియాల నుంచి విదేశాల్లోని యూనివర్సిటీల దాకా ఇప్పుడు మార్మోగుతున్న నినాదం జై బాలయ్య. సినిమాల్లో బాలకృష్ణ గురించి ప్రస్తావించే సీన్లు పెట్టుకోవడం చిన్న సినిమాలకు నయా ట్రెండ్.



## మా అమ్మ చిరకాల స్వప్నం ఇదే...
## నెరవేరింది: జూనియర్ ఎన్టీఆర్





తన సొంతూరు కర్ణాటకలోని కుందపురకు నన్ను తీసుకువచ్చి, ఉడుపి శ్రీకృష్ణుడి దర్శనం చేయించాలనేది తన తల్లి చిరకాల స్వప్నం అని, అది ఇవాళ నెరవేరిందని టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు. సెప్టెంబర్ 2 తన తల్లి పుట్టినరోజని... జన్మదినానికి ముందు ఆమె కోరిక నెరవేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇంతకంటే గొప్ప బహుమతిని ఆమెకు తాను ఇవ్వలేనని చెప్పారు. ఈ కల నెరవేరేందుకు తనతో పాటు ఉన్న దర్శకుడు ప్రశాంత్ నీల్, సినీ నిర్మాత, హెుంబలే గ్రూప్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగందూర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని తారక్ చెప్పారు. తన ఆప్త మిత్రుడు రిషబ్ శెట్టి (కాంతార ఫేమ్) తమతో ఉండటం ఈ సంతోష సమయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చిందని అన్నారు. తన తల్లి, రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్ లతో కలిసి దిగిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.

## ఎవరు.. ఎందుకు మొదలుపెట్టారో..
### నాకు సంబంధం లేదు, వదిలేయండి: నాని

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'సరిపోదా శనివారం' పాజిటివ్ టాక్?తో దూసుకెళుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఈ గురువారం (ఆగస్టు 29) రిలీజైంది. బాక్సాఫీస్ వద్ద అదరగొడుతోంది. నాని, ఎస్?జే సూర్య యాక్టింగ్, వివేక్ టేకింగ్ ప్రేక్షకులను మెప్పించాయి. సరిపోదా శనివారం హిట్ ఖాయం కావటంతో నేడు (ఆగస్టు 31) సక్సెస్ మీట్ నిర్వహించింది మూవీ టీమ్.
తెలుగు సినీ ఇండస్ట్రీలో టైర్-1, 2, 3 అంటూ హీరోలను కొందరు పరిగణిస్తుంటారు. సోషల్ మీడియాలో ఈ విషయం చక్కర్లు కొడుతోంది. సరిపోదా శనివారం అదరగొడతుండటంతో టైర్-2లో ఉన్న నాని టైర్-1లోకి వచ్చేశారంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇదే విషయంపై ఈ సక్సెస్ మీట్?లో నానికి ప్రశ్న ఎదురైంది. దీనికి ఆయన స్పందించారు. ఈ మూవీతో టైర్-1 హీరో అయ్యారని అంటున్నారని నానికి క్వశ్చన్ ఎదురైంది. దీనికి ఆయన స్పందించారు. అసలు ఇవి ఎందుకు మొదలుపెట్టారో తెలియదని, ఈ గోల నుంచి తనను వదిలేయాలని చెప్పారు. "దయచేసి అలాంటి పేర్లు పెట్టకండి. ఎవరు మొదలుపెట్టారో తెలియదు. ఎందుకు మెదలుపెట్టారో తెలియదు. నాకు సంబంధం లేని విషయం గురించి నన్ను అడిగితే ఎలా? నన్ను ఈ గోల నుంచి వదిలేయండి" అని నాని అన్నారు.
నాని వివరణ ఇస్తున్నా.. ఫ్యాన్స్ కోసం చెప్పాలంటూ ఈ విషయంపైనే ప్రశ్న వస్తుండటంతో దర్శకుడు వివేక్ ఆత్రేయ మైక్ అందుకున్నారు. నాని ఫ్యాన్స్ వార్ వేరుగా ఉంటుందని అన్నారు. నాని సినిమాల మధ్య ఫ్యాన్స్ వార్ జరుగుతుంటుందని కొత్త లాజిక్ చెప్పారు. "నానికి ఎక్కువగా ఫ్యాన్ వార్స్ జరుగుతుంటాయి. పిల్ల జమిందార్‌కు ఫ్యాన్స్ ఉన్నారు.. జెర్సీకి కొందరు ఫ్యాన్స్ ఉన్నారు.. శ్యాం సింగరాయ్?కు ఫ్యాన్స్ ఉన్నారు.. దసరాకు ఫ్యాన్స్ ఉన్నారు.. సరిపోదా శనివారం సినమాకు కూడా ఫ్యాన్స్ ఉంటారు" అని వివేక్ చెప్పారు. ఇలా నాని చిత్రాలకు సపరేట్ ఫ్యాన్స్ సెక్షన్ ఉన్నాయని చెప్పారు. మరిన్ని సినిమాలను కూడా ప్రస్తావించారు.



సరిపోదా శనివారం సినిమాలో ఎస్‌జే సూర్య పాత్ర హైలైట్ అయిన విషయంపై కూడా నాని స్పందించారు. తనకు ఇది చాలా సంతోషంగా ఉందని నాని చెప్పారు. హీరో సూర్య (నాని) అయినా.. కథ విన్నప్పుడే ఇది దయ (ఎస్?జే సూర్య) సినిమా అని తనకు అర్థమైందని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613